వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 248
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




# మండుతున్న ఎండలు

జాగ్రత్తలు పాటించకుంటే తప్పవు చింతలు

హెూమియో ఫిజిషియన్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్




## నయీంనగర్ బ్రిడ్జికి మోక్షం

కూల్చివేత పనులు ప్రారంభం

పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




## విద్య ద్వారానే సమాజ పురోగతి

రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బన్న అయిలయ్య

ఘనంగా విద్య ఫౌండేషన్ దశాబ్ది వార్షికోత్సవం

# పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారెంటీ




వివరాలు 2లో..

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

పంటలకు కనీస మద్దతు ధరలు

వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు

యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన

మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు

కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. పది సంవత్సరాలు ప్రతిపక్షానికే పరిమితమైన ఆ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో రూపొందించిన ప్రజారంజక మేనిఫెస్టోని విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఆకర్శణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలతో మేనిఫెస్టో రూపొందించినట్లు కాంగ్రెస్ వర్గాలు ప్రకటిస్తున్నాయి. 48 పేజీలతో కూడిన మేనిఫెస్టోను సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో కలిసి పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విడుదల చేశారు. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ మొత్తానికి యువత, మహిళలు, రైతాంగాన్ని మచ్చిక చేసుకునేలా పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామంటూ ఖర్గే హామీ ఇచ్చారు. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని, వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇస్తామంటూ హామీల వర్షం కురిపించారు. - వరంగల్ వాయిస్, ఢిల్లీ



# పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారెంటీ



**కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల**

**పంటలకు కనీస మద్దతు ధరలు**

**వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు**

**యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన**

**మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు**

**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. అందుకు కావాల్సిన అస్త్ర, శస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వ్యూహ రచన చేస్తున్నారు. అందులో భాగంగానే పాంచ్ న్యాయ్..పచ్చీస్ గ్యారెంటీల పేరుతో రూపొందించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను చేర్చారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల మందికి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామంటూ హామీ ఇచ్చారు. రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని, వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు ఇస్తామంటూ ప్రకటించారు.

### 30 లక్షల ఉద్యోగాలు..

రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టలో పేర్కొన్నారు. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేసి పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని ప్రకటించింది. అదే విధంగా రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలవారికి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేస్తూ రూపొందించిన జీఓను రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది.

### అన్ని వర్గాలకు చేయూత..

యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని రూపొందించింది. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది. కులగణన తరవాత 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది.

### రైతులకు పెద్దపీట..

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని ఎత్తివేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.400 ఇస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

### పేదలకు అంకితం..

మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయన్నారు. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తామని, దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తామన్నారు. 'మహిళా న్యాయ్' పేరుతో పేదింటి ఆడపడుచులకు ఏటా రూ.లక్ష సాయం చేస్తామన్నారు. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తామన్నారు. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తామన్నారు. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతామన్నారు. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నామన్నారు. రాష్ట్రాలకు చెల్లించాలన్సి నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు.

### చేయగలిగిన హామీలే..

మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చామని మల్లిఖార్జున్ ఖర్గే ప్రకటించారు. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..? అంటూ నిలదీశారు. కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేవిరీ వినలేదు. విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు విరీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపుర్ వెళ్లలేదు.. మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నేత దేశానికి మంచి చేయలేరని ఖర్గే పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రజలకు న్యాయం జరుగలేదన్నారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని, మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తామని ప్రకటించారు. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

# వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

## నివాళులర్పించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఆర్ఓ వైవీ గణేష్, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### టీయన్జీఓస్ అధ్వర్యంలో..



టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశాయిపేటలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజు వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, సహాయ కార్యదర్శి తోట చందర్ రావు, సత్యం, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, నెక్కొండ యూనిట్ అధ్యక్షులు చిట్ల శ్యాంసుందర్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆనంద్ రావు, పబ్లిసిటీ సెక్రెటరీ గజ్జల కుమార్, ఆనందం స్వామి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య, కార్యదర్శి భాను ప్రకాష్, సహ అధ్యక్షులు మల్లేశం పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో..

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశ శక్తిని ప్రపంచం ముందు ఉంచారన్నారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు అబ్దుల్ బారి, రవీందర్, జనగామ ఏఎస్పీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్ తో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### చలివేంద్రం ప్రారంభం..

మండుటెండలో పాదచారుల దాహార్తి తీర్చాలనే సంకల్పంతో సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సువర్ణ తన సొంత ఖర్చులతో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిసరాలల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంసెట్ ఉచిత శిక్షణ తరగతులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామా జగన్ మోహన్ మెమోరియల్ ట్రస్ట్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హనుమకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతిభ గల ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా ఈ ఉచిత ఎంసెట్ తరగతులను ఉదయం 8.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు సామ జగన్ మోహన్ ట్రస్ట్ భవన్ బాలసముద్రంలో తరగతులు నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణలోని పలు జిల్లాల నుంచి ప్రతిభ గల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ తరగతులను వినియోగించుకోవడం జరుగుతుంది. ఉన్నత విద్యపై ఆసక్తి ఆశ ఉన్న కోచింగ్ సెంటర్లకు డబ్బు కట్టలేని లేని విద్యార్థులు అత్యున్నతమైన ఇంజినీరింగ్, డాక్టర్ చదువుకై ఈ ఎంసెట్ కోచింగ్ ఎంతగానో ఉపయోగపడనుంది. తమ కలలు ఈ ఉచిత శిక్షణ ద్వారా నెరవేర్చుకుంటరాని వారి కోసమే ఫ్రీ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందని ఏబీవీపీ నాయకులు తెలిపారు. ఈ తరగతులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మూల్యాంకనం 24 గంటల్లో ఎలా సాధ్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థుల రిజల్ట్స్ ఇవ్వటం 24 గంటల్లో ఎలా సాధ్యపడుతుందని, మూల్యాంకనం తూ.. తూ మంత్రంగా చేస్తే ప్రతిభ గల విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు.. ఈనెల 15 నుంచి ప్రారంభమై 22న ముగిసే ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థుల పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం 24 గంటల్లో పూర్తిచేసి రిజల్ట్స్ 23న ఇవ్వడం అంటే కేవలం 24 గంటల్లో ఎలా సాధ్యపడుతుందని అనుమానం వ్యకం చేశారు. రాష్ట్రంలో 50 శాతం ప్రభుత్వ పాఠశాలలో తరగతికి 30 మందికి పైనే విద్యార్థులు ఉంటున్నారని, ఇక ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఆ సంఖ్య మరింత హెచ్చుగా ఉంటుంది. ఇంత మంది విద్యార్థులు పేపర్లు మూల్యాంకనం చేసి రిజల్ట్స్ మరుసటి రోజు అందించడం టీచర్లకు ఎలా సాధ్యపడుతుందని, ఈ విషయం పై ఉన్నతాధికారులు మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పలు పార్టీల నుంచి బీజేపీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గం బండౌతపురం గ్రామం నుంచి పలు పార్టీలకు చెందిన సుమారు 100కి పైగా బీజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ శుక్రవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలను, తనను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ బండౌతాపురం గ్రామాన్ని ఎమ్మెల్యేగా ఉన్నపుడు అన్నిరకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారిలో నెరెళ్ల కుమార్ గౌడ్, ఉల్లి యాకయ్య, సింగనబోయిన యాకయ్య, బొర్రా లక్ష్మయ్య, గంగాపురం లచ్చుమ్మ, నేరెళ్ల సంధ్య, మరుపట్ల వెంకటయ్య, కలమ్మ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కేశవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, బూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ వరంగల్–హనుమకొండ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ ఆఫీస్, బాలసముద్రం హనుమకొండలో, రౌండ్ టేబుల్ చర్చావేదిక నిర్వహించారు. కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి మహోత్సవంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి బి రమాదేవి, జనగం కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఆదివాసీలపై జరుగుతున్న అమానుష హత్యాకాండపై, వారికి అండగా ఉన్న సర్జు టిక్కంపై ఎన్ఐఏ దాడి, అక్రమ అరెస్టులను ఖండిస్తూ, ఎన్ఐఏదాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఊపాను, ప్రత్యేక సైనికాధికార చట్టాన్ని రద్దు చేయాలని, మైనింగ్, పర్యావరణాన్ని కాపాడుకుంటూ, అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ శక్తుల కొమ్ము కాయడం నిలిపివేయాలని, దేశభక్తి, రామ మందిరం నిర్మాణం ఎన్ ఆర్ సీ, సీఏఏ, 370 రద్దు వంటి చట్టాల ముసుగులో ప్రజలలో మతతత్వాన్ని వాడుకుంటూ, అక్షింతలు, ఆర్ఎస్ఎస్ జెండాలను ఇంటింటికి పంచుతూ, ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి మూసుకుగా మతాన్ని వాడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి గత రెండుసార్లు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవటాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. విరసం బాధ్యులు కుమారస్వామి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు ధోరణిలో వ్యవహరిస్తూ, మరోపక్క కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ, వ్యతిరేకించే వారిపై బుల్డోజింగ్ చేస్తూ, ఎన్ఐఏ, ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని, కరపత్రం ద్వారా ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. యాదగిరి, రైతు సంఘం నేత మాట్లాడుతూ రైతు సంఘాల పోరాటస్ఫూర్తిలో ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. సాయిని నరేందర్ ఓబీసీ జాయింట్ జాక్ కన్వీనర్ మాట్లాడుతూ మెజారిటీ ఉన్న బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల భావజాలంలో కొట్టుకుపోవడం బాధాకరం, వారిని నీ రాజ్యాధికారం దిశగా మళ్లిస్తూ, బీజేపీ ఫాసిస్టు విధానాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బీఎస్ఐ బాధ్యుడు కొమ్ముల సురేందర్ మాట్లాడుతూ క్రిస్టియన్లు, మైనారిటీలు, దళితులతో పాటు బౌద్ధుల మీద కూడా దాడి చేస్తున్నారని, లడక్ లో పర్యావరణ వేత్త నాయకత్వంలో గత నెల రోజులుగా ఉద్యమిస్తూ, నిరాహార దీక్షలు కొనసాగుతున్న మోడీ మీడియా వీటిని తెలియనివ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి ఏసీటీయూ, ఆర్ భాస్కర్ మున్సిపల్ జాక్, వెంగల్ రెడ్డి భారత్ బచావో, యాదగిరి మాజీ అధ్యక్షుడు డీటీఎఫ్, కుమారస్వామి బీఎస్ఐ, పురుషోత్తం పర్యావరణ జాక్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందంచే అవగాహన



**వరంగల్ వాయిస్, పరకాల :** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో, ముసలి తల్లి తండ్రులను మంచిగా చూసుకోవాలని, తదితర అంశాలపై పాటల ద్వారా, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శిస్తూ 1930 సైబర్ టోల్ నంబర్ గురించి వివరించారు. ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరుపుకోవాలన్నారు. ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని పాటల ద్వారా చెప్పారు. ఈ కార్యక్రమానికి పరకాల సీఐ రవిరాజు, పోలీస్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సీ విలియమ్, పీసీ రత్నయ్య, హెచ్ జీఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్రాజ్, చిరంజీవి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

### రైతు సత్యాగ్రహ దీక్షలో సీతారాం నాయక్



**వరంగల్ వాయిస్, ములుగు :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు శాపంగా మారిందని మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా బీజేపీ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని మోసం చేశారని, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, వరి పంటకి రూ.25000 పరిహారం ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ఇంచార్జి పోలేపల్లి నారోత్తం రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యాయంగా దాడి చేశారు

### మండల భాగ్యమ్మ ఆవేదన



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అన్యాయంగా తనపై దాడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారితో తనకు ప్రాణాపాయం ఉందని, ప్రభుత్వం రక్షణ కల్పించాలని సీతారాంపురం కాలనీకి చెందిన ఒంటరి మహిళ మండల భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం తన ఇంటి ముందట వాకిలి ఊడుస్తుండగా తన మేనమామ అయిన బెస్త ఆదం, బెస్త కళావతి, వారి అనుచరులు వచ్చి నాపై రాళ్లతో దాడి చేయగా తాను తప్పించుకున్నట్లు తెలిపారు. వారి దాడితో భయానికి గురై ఆత్మ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో 25 సంవత్సరాలుగా బాల వికాస స్వచ్ఛంద సంస్థలు కాజీపేటలో పనిచేశాను. నా భర్త చనిపోయి 17 సంవత్సరాలు అవుతుంది. ఇద్దరు కుమారులు ఉన్నారు. గత సంవత్సరం క్రితం సీతారాంపురం కాలనీలో సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోగా అప్పటి నుంచి ఆదాం, ఆయన భార్య కళావతిలు నాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మానసికంగా, ఆరోగ్యంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై మార్చి 23న స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని పేర్కొంది. ఆరోగ్య పరిస్థితి బాగాలేక వెళ్లిన నాకు, గురువారం ఇంటికి రాగానే శుక్రవారం తనపై దాడి చేశారని తెలిపింది. వాళ్లు తనపై ఎందుకు దాడి చేస్తున్నారో తెలపడం లేదని ఆమె వాపోయింది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి ఒంటరి మహిళనైనా తనపై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# జగ్జీవన్ రామ్ ప్రజల గుండెల్లో కొలువైన నేత



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ లో శుక్రవారం డా.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా టీఎస్ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, వి.తిరుపతి రెడ్డి డా? బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజానాయకుడిగా, ఎన్నో పదవులు అధిష్టించి, పీడిత ప్రజలకు ఆశాజ్యోతిగా పేరుపొందారని పేర్కొన్నారు. భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా దేశాన్ని కరువు భారీ నుంచి కాపాడిన నాయకుడని అన్నారు. 1935లో "అఖిల భారతీయఅనగారిన ప్రజల సంస్థ"ను ఏర్పాటు చేసి సమాన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అని కొనియాడారు. 1940లో సత్యాగ్రహ ఉధ్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారి అంటరాని తనాన్ని అనుభవించారని, ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతి వైపు సాగడానికి నాంది పలికాయని అన్నారు. నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన జగ్జీవన్ రామ్ యావత్ భారత ప్రజానీకం గుండెల్లో కొలువై ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఆయన అడుగుజాడల్లో నడవాలని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, పరిపాలనా దక్షుడు, ప్రజల చేత అప్యాయంగా బాబుజీ అని పిలిపించుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన జన్మదినాన్ని ఏప్రిల్ 5న దేశవ్యాప్తంగా సమతా దివస్ గా జరుపుకుంటారని అన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రయంలో సంస్థ ఇంచార్జి డైరెక్టర్లు, డైరెక్టర్(హెచ్ఆర్డీ) బి.అశోక్ కుమార్, డైరెక్టర్(ఫైనాన్స్) వి.తిరుపతి రెడ్డి, ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సీజీఎంలు టి.మధుసూదన్, కిషన్, రాజు చౌహాన్, ప్రభాకర్, అశోక్, కె.ఎన్. గుట్ట, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరి రమేష్ , కంపెనీ కార్యదర్శి కె. వెంకటేశం, జీఎంలు అన్నపూర్ణ, బీకంసింగ్, దేవేందర్, వేణుబాబు, మాధవరావు, సత్యనారాయణ, డీఈలు, అకౌంట్స్, ఇంజినీర్స్, పి అండ్ జీ, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 116వ, జయంతి ఉత్సవాలు మహబూబాబాద్ పట్టణం మదర్ థెరిస్సా సెంటర్ లోని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ ) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ బాలరాజు, డీఈఓ రామారావు, ట్రైబల్ వెల్ఫేస్ ఆఫీసర్ ఎర్రన్న, గ్రౌండ్ వాటర్ ఏడీ సురేష్, మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ ఉపేందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రామకృష్ణ, ఉప వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో..



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పర్వతగిరి మండలంలోని అంబేద్కర్ సెంటర్ లోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత జాతి కోసం అహర్నిశలు పాటుపడ్డ మహెూన్నత వ్యక్తి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, సోమవారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, చిత్తనెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బట యాలాద్రి, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బోట్ల భాస్కర్, సీనియర్ నాయకులు మట్టపల్లి కుమారస్వామి, యూత్ నాయకులు రాపాక మధు, బొట్ల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు, బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి లు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. వెలికట్ట శివారు పాలకేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ నర్కూటి గజానంద్, నాయకులు అచ్చిరెడ్డి, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కొమరయ్య, భిక్షం గౌడ్, జాటోత్ రవి నాయక్, వెంకట్ రెడ్డి, ధరావత్ సోమన్న, బాలకృష్ణ, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, కుషాల్, రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** బాబు జగ్జీవన్ రామ్ బహుజనలకు గొప్ప స్ఫూర్తి ప్రధాత అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు లక్ష్మీ నారాయణ, యాదగిరి, నయీమోద్దీన్, బాబు రావు, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, జనార్ధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, మనోజ్, నాయకులు పరుశురాములు, జానకి రాములు, వీరేందర్, రవీందర్ రావు, చాగంటి రమేష్, విద్యార్థి నాయకులు శ్రీకాంత్, రఘు, రాజశేఖర్, గౌస్ ఖాన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో..



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శక్రవారం భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నడికూడ ఎంపీడీవో శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది చిట్ల రాజేంద్రప్రసాద్, గోవింద్ నవీన్ కుమార్, దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ బెటాలియన్‌లో..



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాలుగో బెటాలియన్ లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, అధికారులు, మినిస్ట్రీయల్ స్టాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల బస్టాండ్ కూడలిలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం పరకాల మండల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, పరకాల మండలాధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డిలు హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పరకాల, నడికూడ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, ఎస్సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గూడెల్లి సదన్ కుమార్, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి, నల్లెల్ల అనిల్, బుర్ర రాజమౌళి అల్లం రఘునారాయణ, చెరుపెల్లి మొగిలి, బొచ్చు రవి, కొత్తపల్లి రవి, మడికొండ లలిత, లక్కం వసంత శంకర్, కొక్కిరాల తిరుపతిరావు, ఏకు రవికుమార్, బొచ్చు ఆనంద్, మాచబోయిన అజయ్, బొచ్చు జెమిని, ఆందాసి రాజయ్య, బొచ్చు జితేందర్, ఒంటేరు సుమన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ అయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని పేర్కొన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేశారు. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్‌కే దక్కుతుందన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిది ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, గుంటి కుమారస్వామి, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులి రాజు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకట రాజ్ కుమార్, బొమ్మతి విక్రం, నాయకులు నలుబోల సతీష్, వి. రాజు, నల్ల సత్యనారయణ, బంక సంపత్ యాదవ్, పల్లకొండ సతీష్, నల్ల మహాత్మ, అంబేద్కర్ రాజు, డివిజన్ అద్యక్షులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్ కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలుమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, కలేక్టరేట్, ఆర్డీఓ కార్యాలయల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా బీజేపీ కార్యాలయంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గారు బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ములుగు నియోజకవర్గ ఇంచార్జి పోలేపల్లి నారోత్తం రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎన్ ఆర్ఆర్ భవన్ లో హనుమకొండ లీగల్ సెల్ అధ్యక్షుడు అడ్వకేట్ తోట రాజ్ కుమార్ ,అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ లు జగ్జీవన్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేటలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పేద దళిత కుటుంబాలలో పుట్టి, దళితుల హక్కుల సాధనకై అవిరామ కృషి చేసిన సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దేశాయిపేటలో డా.బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంటా రవికుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పోచమ్మ మైదాన్‌లో..



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** కొండా దంపతుల ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణ తెచ్చిన గొప్ప మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ వసీం, జన్ను రవి, చిప్ప వెంకటేశ్వర్లు, అంబి సాంబరాజు, దామెర సర్వేష్, బోట్ల ప్రసాద్, గోరంటల రాజు, బెడుద వీరన్న, గుల్లపల్లి రామకృష్ణ, బత్తుల వినోద్, జంగం ప్రభాకర్, కురుమిళ్ల సంపత్, కొలిపాక శ్రీనాథ్ , ఎర్రం కమల్, సర్దార్ జస్బీర్ సింగ్, పోలేపక విశాల్ బాబు, ఇనుగాల బాబు, కట్కూరి అన్వేష్, దౌడు నాగరాజ్, పోలెపాక అరుణ్, మంద యశ్వంత్, బల్ల సదానందం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గిరిగిరి పుష్ప, గూడ శారద, గూడ లావణ్య, నమీండ్ల లావణ్య పాల్గొన్నారు.

## కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో..



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఇంచార్జి చీఫ్ ఇంజినీర్ ప్రకాష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కేటీపీపీలోని సర్వీస్ భవనం 3వ అంతస్తు సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు, అడ్మినిస్ట్రేటివ్ పీవీవీ మురళి మోహన్, ఎస్ఈ ఓం అండ్ ఎంఐవీ ఎల్ కోటేశ్వర రావు, ఎస్ఈ సీహెచ్ పీ జే.రామకృష్ణ, రామ్ ముత్యాల రావు ఎస్ఈ, సివిల్ ఇంజినీర్స్ రఘుపతి, రవీందర్ నాయక్, సంతోష్, చందన్ సింగ్, ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు, వివిధ సంఘాలు, ట్రేడ్ యూనియన్, అర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## 33వ డివిజన్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 33 వ డివిజన్‌లో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాదాసు రాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రాజేష్, జిలకర వీరస్వామి, ముత్తినేని శ్రీనివాస్, శంకర్, మల్లికార్జున్, ఐలయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో..



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. డోర్నకల్ పట్టణ ప్రముఖులు ఎస్సీ, బీసీ కాలనీ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ల తేజావత్ సంధ్య రమేష్, పుట్టల వెంకటేశ్వర్లు, కోప్పల శంకర్, పోటు జనార్దన్, కందుల మధు, పౌల్ జాన్, గాజుల వేణు, వీరస్వామి, కనకం రవి,మేకల రామారావు, యడమకంటి రవి, ప్రవీణ్, ఫరీద్, సైదులు, క్రాంతి, రమేష్ పాల్గొన్నారు.

## కొండా దంపతులను విమర్శిస్తే ఖబడ్దార్

### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కోర్టు నుంచి లీగల్ నోటీసు పంపడాన్ని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న దాన్ని నిరసిస్తూ దయానంద్ కాలనీలోని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ విషయంలో కేటీఆర్ స్వయంగా ఒప్పుకున్న సంగతి సోషల్ మీడియాలోప్రజలందరికీ తెలిసిందేనన్నారు. మంద్రి కొండా సురేఖపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంకొకసారి కొండా దంపతులు విమర్శిస్తే రోడ్డుమీద తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గిరి గిరి పుష్ప, నమీండ్ల లావణ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి రామకృష్ణ, జంగం ప్రభాకర్, ఎర్రం కమల్, సర్దార్ జస్బీర్ సింగ్, పోలేపాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, దౌడు నాగరాజ్, మంద యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి తుక్కుగూడ సభను జయప్రదం చేయండి

### జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రేపు తుక్కుగూడలో కనివిని ఎరుగని రీతిలో లక్షలాదిమంది తో జరిగే జన జాతర సభనుజయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ కోరారు . ఈ జన జాతర సభకు ఏఐసీసీ నాయకులు, టీపీసీసీ నాయకులు పాల్గొని పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారని తెలిపారు. ఎన్నికలకు దిశా నిర్దేశం చేసి ఎన్నికల్లో అవలంబించే విషయాలు చెప్పనున్నారని పేర్కొన్నారు. కాబట్టి, జిల్లా, పరకాల నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కిసాన్ సెల్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్ తదితర అందరూ పాల్గొని జన జాతర సభను జయప్రదం చేయాలని ప్రభాకర్ కోరారు.

# శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలి

## జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించనున్న పీఓలు, ఏపీఓలకు రేపు నిర్వహించనున్న ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి నిర్దేశిత సమయంలోగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి పీఓలు, ఏపీవోలు హాజరుపై శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఏప్రిల్ 4న నిర్వహించిన శిక్షణా తరగతులకు గైర్హాజరైన 22 మంది సిబ్బంది తప్పక ఈ శిక్షణకు హాజరుకావాలన్నారు. పీఓలు, ఏపీఓలను రెండు బ్యాచ్ లుగా విభజించి మొదటి బ్యాచ్ కు 4న శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. రెండవ బ్యాచ్ కు 6న శనివారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు శిక్షణా కేంద్రానికి చేరుకోవాలని సిబ్బంది హాజరుపై సిబ్బంది మేనేజ్ మెంట్ నోడల్ అధికారులు హాజరైన సిబ్బంది హాజరు వివరాలు అందచేయాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని ఆయన పేర్కొన్నారు. శిక్షణకు విచ్చేయు సిబ్బంది ఉదయం, సాయంత్రం రెండు విడతల హాజరు ఇవ్వాలని, గైర్హాజరైన సిబ్బందిపై ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఓ, ఏపీవోలకు పోస్టల్ బ్యాలెట్ జారీకై ఫారం-12తో పాటు విధులు కేటాయించిన ఉత్తర్వులు ప్రతి, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)తో జిరాక్స్ ఇవ్వాలన్నారు. ఫారం 12 నందు ఓటు హక్కు కలిగిన పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల పేర్లు, ఓటుహక్కు కలిగిన పోలింగ్ కేంద్రం నంబర్ అలాగే ఓటరు జాబితాలోని సీరియల్ నంబర్ ను తప్పక నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.

## బీజేపీలో చేరిన కడియాల నరేంద్ర బాబు



**వరంగల్ వాయిస్, ములుగు :** నియోజకవర్గం పరిధిలోని పస్ర మండలానికి చెందిన సీనియర్ నాయకుడు కడియాల నరేంద్ర బాబు బీజేపీ గూటికి చేరారు. వారికి మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ శుక్రవారం ములుగు బీజేపీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీ గెలుపు కోసం శాయ శక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నియోజకవర్గ ఇంచార్జి పోలేపల్లి నరోత్తం రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుధామల్ల రమేష్‌కు పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** సుధామల్ల రమేష్ (ఆర్టిస్ట్) తండ్రి సుధామల్ల సారయ్య చనిపోగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మాజీ సర్పంచి బుర్ర రాజమౌళి, నాయకులు బొచ్చు రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, రమేష్, రామ్మూర్తి, విక్రమ్, బొచ్చు జెమిని, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ కానిస్టేబుళ్లకు సీపీఆర్‌పై అవగాహన



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాలుగవ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న 453 మంది టీఎస్ ఎస్పీ ట్రైని కానిస్టేబుళ్లకు కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మెడికవర్ హాస్పిటల్ బేగంపేట్ డాక్టర్ల బృందం సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమాండెంట్ శిక్షణలో ఉన్నటువంటి కానిస్టేబుళ్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజుల్లో గుండెపోటు అనేది సర్వ సాధారణమైందని, వయస్సుతో సంబంధం లేకుండా అప్పుడే జన్మించిన బిడ్డ నుంచి 100 సంవత్సరాల నిండిన వృద్ధుల వరకు వస్తుందని కాబట్టి ట్రైనింగ్ సమయంలోనే కానిస్టేబుళ్లకు సీపీఆర్ పై అవగాహన కల్పించడం వలన భవిష్యత్తులో తమ చుట్టూ ఉండే ప్రజల ప్రాణాలను కాపాడడానికి వీలవుతుందన్నారు. కాబట్టి ప్రతి ట్రైనీ కానిస్టేబుల్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, వీరన్న, యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అన్వేషణి, మెడికవర్ హాస్పిటల్ బేగంపేట వైద్యులు డాక్టర్ వెంకటేష్, వినోద్ కుమార్, రూబెన్, సతీష్ కుమార్, ఇతర బెటాలియన్ ఉన్నతాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

### మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** బీజేపీ పాలనలో దేశ ప్రజలు విసిగిపోయారని, త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఖాయమని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారతదేశ పాదయాత్రకు ప్రజలు, కార్యకర్తలు అఖండ జన నీరాజనం లభిస్తుందని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే పార్టీగా కాంగ్రెస్ కు రాహుల్ పాదయాత్రతో గొప్ప గుర్తింపు దక్కిందన్నారు. ఈనెల 6న శనివారం హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లినందుకు వాహనాలను సమకూర్చనున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు.

## వలిపిరెడ్డి నారాయణకు బాల్యమిత్రుల నివాళి



**వరంగల్ వాయిస్, పరకాల :** బాల్యమిత్రుడు వలిపిరెడ్డి నారాయణ దశదిన కర్మ సందర్భంగా తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీన్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ రేపాల నర్సింహరాములు స్వర్గీయ వలిపిరెడ్డి నారాయణ చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణ మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడికి ప్రమోద్, ప్రవీన్, ప్రదీప్ అనే కుమారులు, భార్య రమ ఉన్నారు.

## సిరిసిల్ల పవర్ లూమ్ పరిశ్రమను కాపాడాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడేందుకు, నేతన్నలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గత రెండు మాసాలుగా సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ స్తంభించిపోవడం, నేతన్నలకు ఉపాధి అవకాశాలు లేక అత్యంత దుర్భరంగా జీవిస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నసంఘటనలు అత్యంత బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చి తయారైన చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసిందే తప్ప వాటి బకాయిలు చెల్లించక నిర్లక్ష్యంగా వ్యవహరించినదని , ఫలితంగా సిరిసిల్ల పవర్ లూమ్ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్నల సమస్యలు పరిష్కరిస్తామని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీలు ఇచ్చి అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేతన్నల సమస్యలను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సిరిసిల్లలో జరుగుతున్న నేతన్నల పోరాటాలు రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా విస్తరించక ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బతుకమ్మ చీరల, ఇతర బకాయిలు రూ.270 కోట్లు విడుదల చేయాలని, 50 శాతం విద్యుత్ సబ్సిడీ యధావిధిగా కొనసాగించాలని, గత ప్రభుత్వం అమలు జరిపిన చేనేతకు చేయూత లాంటి పథకాలను అమలు పరచాలని రాష్ట్రవ్యాప్తంగా చేనేత, పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, వెంకట్రాములు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## సొంత గూటికి చేరిన మహమ్మద్ అలీ



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పరకాల పట్టణానికి చెందిన మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన ఇతను గత కొంతకాలం నుంచి పలు కార్యక్రమాలకు దూరంగా ఉండడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేస్తానని, తనపై నమ్మకంతో పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యే రేవూరికి మహమ్మద్ అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన కార్పొరేటర్లు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికా రెడ్డి, సిరంగి సునీల్ కుమార్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జన్ను శిభారాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫోటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫోటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫోటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.




# పాత సినిమాలకు కొత్త అతుకులు



విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కందాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్య తరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళ్ళు పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. విజయ్ మంచి ప్రతిభ గల నటుడు తనకిచ్చిన పాత్రల్లో ఇమిడిపోతాడు, ఇందులో కూడా అలానే గోవర్ధన్ పాత్రలో ఇమిడిపోయాడు. ఇక మృణాల్ ఠాకూర్ పాత్ర అంత బలంగా లేదు, అదీ కాకుండా విజయ్, మృణాల్ మధ్య ఆ కెమిస్ట్రీ అంతగా వర్కవుట్ కాలేదు అనిపిస్తుంది. రెండో సగంలో వెన్నెల కిశోర్ వస్తాడు, అతని కామెడీ చూసి చూసి మరీ బోర్ అయిపొయింది.

# రష్మిక మందన్నా బర్త్‌డే

## పుష్ప-2 నుంచి లుక్ విడుదల

యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్‌లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది. అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్‌లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2 ది రూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా ఆర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి.

# మండుతున్న ఎండలు



## జాగ్రత్తలు పాటించకుంటే తప్పవు చింతలు

### హోమియో ఫిజీషియన్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్

వేసవిలో ఉష్ణోగ్రత తీవ్రత రోజు రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యలంలో జాగ్రత్తలు పాటించకుంటే చింతలు తప్పవంటున్నారు హోమియో ఫిజీషియన్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్. వేసవి కాలంలో చాలామంది వడదెబ్బ, తలనొప్పి, మూత్రకోశ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధపడుతుంటారన్నారు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శరీరంలోని నీరు చెమట రూపంలో ఆవిరైపోవడం సాధారణమన్నారు. దీనితోపాటు నాడీ వ్యవస్థ, రక్తనాళాలు తమ సహజ స్థితిని కోల్పోతాయన్నారు.

**వడదెబ్బ :**

ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో శరీరాన్ని రక్షించుకోవడానికి స్వేదగ్రంథుల ద్వారా నీటిని అధికంగా బ్కెటకు పంపుతూ చర్మం సమస్థితిని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రయత్నంలో శరీరంలోని నీరు అంతా ఆవిరి కావడం వడదెబ్బకు కారణమవుతుంది. వడదెబ్బ తగిలిన వారు బాగా నీరసించి అసహనానికిలోన్కె, కొన్ని సందర్భాల్లో స్పృహ కోల్పోతాడు. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది. అయితే వడదెబ్బకు గురైన వ్యక్తిని గాలి వీచే చల్లని ప్రదేశంలో పడుకోబెట్టాలి. ఉప్పు, పంచదార కలిపిన నీరు తాగించాలి.

**చర్మవ్యాధులు :**

ఎండ తీవ్రత వల్ల చర్మం నల్లగా మారడం, చెమట ఎక్కువగా రావడం వల్ల చర్మం మడతలు పడినచోట ఎగ్జిమా వస్తుంది. సొరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న వారికి వేసవిలో దురద, మంట ఎక్కువగా ఉండి బాధిస్తోంది.

**మూత్రకోశ వ్యాధులు :**

వేసవిలో నీరు తక్కువగా తాగడం వల్ల, ఎండలో ఎక్కువసేపు తిరగడం వల్ల శరీరంలోని నీరు చెమట రూపంలో బ్కెటికిపోయి మూత్రకోశ వ్యాధులు సంభవిస్తాయి. మూత్ర విసర్జన సమయంలో మంట రావడంతో మూత్రం పోయాలంటే భయం ఏర్పడుతుంది. మూత్రంలో మంట నివారణకు నీరు సరిపడినంతగా తాగాలి. రోజుకు కనీసం 4 నుంచి 5 లీటర్ల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. చల్లటి పానీయాలు, ఆల్కహాల్ డ్రింక్స్‌కు స్వస్తి పలికి కొబ్బరి బొండాలు తాగడం మంచిది.

**తలనొప్పి :**

ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల, ఎండ తీవ్రత వల్ల తలనొప్పి వస్తుంది. తలనొప్పితో పాటు చిరాకు, కోపం ఎక్కువ అవుతుంది. వాంతి వచ్చినట్లు అనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితిల్లో వ్యక్తిని చల్లటి ప్రదేశంలో, శబ్దాలు లేని గదిలో పడుకోబెట్టి విశ్రాంతినివ్వాలి.

**వేసవిలో జాగ్రత్తలు :**

ఆహారంలో కొవ్వు, మసాలాలను తగ్గించాలి. పుచ్చకాయల జ్యూస్ తాగడం వల్ల వేసవిలో వచ్చే కొన్ని చర్మ సంబంధ వాధ్యులు తగ్గుతాయి. శీతలపానీయాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వకూడదు. కుండ లేదా కూజాలోని చల్లటి నీరు తాగటం ఆరోగ్యకరం. వేసవిలో వాంతులు, విరేచనాలు ఉంటే ఓఆర్ ఎస్ ద్రావణం తాగిస్తూ వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. మధ్యాహ్నం వేళల్లో ఎండ ఎక్కువగా ఉంటుంది కనుక వీల్కెనంత వరకూ బ్కెటికి వెళ్లకూడదు. తప్పనిసరిగా వెళ్లవలసి వస్తే తలకు టోపి పెట్టుకోవాలి. కాటన్ దుస్తులు ధరించడం, గొడుగు వాడటం మంచిది. విటమిన్ సి ఎక్కువగా ఉన్న పండ్లకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఎండ వేడిమి నుంచి చర్మం రక్షణ పొందుతుంది. చల్లటి నీటితో రోజుకు రెండుసార్లు సాన్నం చేయడం వల్ల చర్మ సంబంధ వ్యాధులనుంచి రక్షణ పొందవచ్చు.

# నయీంనగర్ బ్రిడ్జికి మోక్షం

### కూల్చివేత పనులు ప్రారంభం

### పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎట్టకేలకు నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించింది. శుక్రవారం పాత వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నయీంనగర్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల ఈ రోజు సాకారమైందన్నారు. 50 ఏండ్ల తర్వాతా కొత్త వంతెన నిర్మాణం కానుందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సమీప ప్రజలు వరద ముంపు నుంచి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురి కావడంతో వర్షాకాలంలో వరద బీభత్సంతో రెండు పర్యాయాలు హనుమకొండ నగరం మునిగి పోయిందని దీని వల్ల ప్రజలు ఆర్థికంగా, మానసికంగా కింగిపోయారన్నారు. అయినా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా నయీంనగర్ బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపలేక పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వర్షాకాలం వరదల సందర్భంగా నాల ఇరువైపులా కాలనీల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. వర్షాకాలం రాక ముందే మూడు నెలలలోపే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పట్టుదల ఉంటె సాధించలేనిది ఏమి లేదని గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. మూడు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి అయ్యేంత వరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి.అశోక్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులి రాజు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకట రాజ్ కుమార్, నాయకులు నలుబోల సతీష్, వి. రాజు, నల్ల సత్యనారాయణ, బంక సంపత్ యాదవ్, పల్లకొండ సతీష్, నల్ల మహాత్మ, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజ పురోగతి

### రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బన్న అయిలయ్య

### ఘనంగా విద్య ఫౌండేషన్ దశాబ్ది వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్య ద్వారానే సమాజ పురోగతి సాధ్యమని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బన్న అయిలయ్య అన్నారు. విద్య ఫౌండేషన్ పదో వార్షికోత్సవం, ప్రతిభా పురస్కారాల కార్యక్రమం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టిసింగ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కవి, రచయిత, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ విద్య సమాజంలో మార్పును తీసుకరావడమే కాకుండా సమాజ పురోగతికి గొప్పగా దోహదపడుతుందన్నారు. అన్నిరకాల అసమానతలను తొలగించేది విద్యమాత్రమేనన్నారు. విద్య ఫౌండేషన్ బడుగు, బలహీన వర్గాల చదువుకోసం గత పది సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్నందకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. జిల్లా మహిళా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధికారి మధురిమ మాట్లాడుతూ దివ్యాంగులు నేడు ఆత్మగౌరవం దిశగా అడుగులేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీనియర్ సిటిజన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు, రచయిత్రి డా. గురజాడ శోభ మాట్లాడుతూ దివ్యాంగులను సంఘటితం చేసే కార్యక్రమాలు సమాజంలో చాలా అవసరమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ విద్యద్వారానే సమానత్వం సాధించబడుతుందనే అంబేద్కర్ ఆశయానికనుగుణంగా విద్య ఫౌండేషన్ సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నదన్నారు. అనంతరం గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 20మంది దివ్యాంగ, అనాథ విద్యార్థులకు 'విద్య ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు–2023' అవార్డ్ తోపాటుగా జ్ఞాపిక, ప్రసంసా పత్రంతోపాటు ఒక్కొక్కరికి రూ.1,016 ల నగదు బహుమతిని అతిథులచే అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు, గురిజాల తిరుపతి రెడ్డి, కార్యదర్శి కలకోట్ల నరేందర్, డాక్టర్ అనితారెడ్డి, శరపంజరం మూవీ డైరక్టర్, హీరో గట్టు నవీన్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకురాలు నున్న నరసమ్మ, లీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కాసుల రవికుమార్, ఫౌండేషన్ సభ్యులు కొక్కుల కృష్ణ, రాపాక సోమన్న, డాక్టర్ బండారి సుజాత, చింతల కమల, కార్తీకరాజు, బూర రాజశేఖర్, సొన్నాయిల కృష్ణవేణి, సురేఖ, మద్దెర్ల అనిత, స్వరాజ్యం, ఉదయశ్రీ ప్రభాకర్, స్వర్ణలత, విజేందర్, ఎలిగేటి మురళి, పోరేటి సుధాకర్, మునిగాల దేవేందర్, కడుదుల సోమయ్య, అంజనీదేవి, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరాధారం

### బీఆర్ఎస్ సీనియర్ నేత నాగుర్ల వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, పరకాల :** సోమనాథ్ చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ దూమాల బాబురావు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని బీఆర్ఎస్ సీనియర్ నేత నాగుర్ల వెంకటేశ్వర్లు ఖండించారు. నా చావుకు నాగుర్ల వెంకటేశ్వర్లు, పిల్లల నాగరాజులే కారణమంటూ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడిన బాబు రావు మాపై నిరాదార ఆరోపణలు చేశారని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా సోమనాథ్ చిట్ ఫండ్ కు నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. నా ప్రతిష్ఠకు ఎలాంటి భంగం కలుగకుండా సంస్థను నడుపుతామంటూ నమ్మబలికి 2017–18లో నా భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సంస్థ నుంచి రెండు సంవత్సరాల కాలంలోనే సుమారు కోటిన్నరకు పైగా మల్లించి హైదరాబాద్ లో ఫార్మా కంపెనీని ఏర్పాటు చేసిన బాబురావు తన కుమారులకు అప్పగించారని ఆరోపించారు. బాబురావు సొంత నిర్ణయాలను వ్యతిరేకించినందుకు నన్ను సంస్థనుంచి గెంటేశారని వివరించారు. ఇప్పుడు చిట్టీలు చెల్లించకుండా ఇష్టాతిరీతిగా వ్యవహరిస్తున్న బాబురావు ఆత్మహత్య డ్రామాకు తెర దీశారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు నా జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. బాబురావు కుటుంభ సభ్యులు నామీద, నాగరాజు మీద చేసిన తీవ్రమైన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని నాగుర్ల డిమాండ్ చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com